తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
గురువారం
16 అక్టోబర్ 2025
పేజీలు : 8
Follow :



## ప్రతి విద్యార్థికి మంచి ఆశయం లక్ష్యం ఉండాలి

- ✧ప్రావీణ్యం ఉన్న అంశంపై సాధన చేయాలి
- ✧చెడు అలవాట్లకు,చెడు వ్యక్తులకు దూరంగా ఉండాలి
- ✧డ్రగ్స్, సైబర్ మోసాల నివారణకు అవగాహన కల్పించాలి
- ✧తల్లిదండ్రుల కష్టం చాలా విలువైంది
- ✧సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ

వార్తా మెయిన్ పేజీలో

## బీసీ రిజర్వేషన్‌లపై కేంద్రం రాజకీయ ఆటలు

- ❑ బీసీ రిజర్వేషన్ల అమలుకు అడ్డుకట్ట వేస్తున్న కేంద్రం
- ❑ బీసీ బిల్లు అమలుకు కేంద్రంపై రాష్ట్రం ఒత్తిడి తేవాలి.
- ❑ అక్టోబర్ 17న చలో రాజ్ భవన్ ముట్టడి..
- ❑ సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



వార్తా మెయిన్ పేజీలో

### ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తూ రెచ్చిపోతున్న

# మట్టి మాఫియా



వార్తా మెయిన్ పేజీలో

## రాష్ట్రపతి పదవికే వన్నె తెచ్చిన మహనీయుడు అబ్దుల్ కలాం

8లో



## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** సమాజంలో ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్ అన్నారు.మద్దిరాల గ్రామానికి చెందిన జక్కుల సైదమ్మ అనారోగ్యంతో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది.అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరం కాగా కుటుంబ సభ్యులు జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్ ను సంప్రదించారు.దీంతో కృపాకర్ తన స్నేహితుడైన కందగట్ల అనిల్ ది బి పాజిటివ్ రక్తం అని తెలుసుకొని వెంటనే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తీసుకెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న సైదమ్మకు రక్తాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రక్తదానం చేయాలని కోరగానే అనిల్ వెంటనే ఆసుపత్రికి వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు.ఆరోగ్యవంతులు నెలకు ఒకసారైనా రక్తదానం చేయవచ్చని, ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడుతుందన్నారు.రక్తదానం చేసిన కందగట్ల అనిల్ కు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ కు సైదమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## డిసిసి అధ్యక్షులుగా అవకాశం కల్పించాలి

**కాంగ్రెస్ పార్టీ విధేయుడిగా ముస్లిం మైనారిటీ కోటాలో అవకాశం ఇవ్వాలి : నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్**

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 15 (జనంసాక్షి):** జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా పార్టీలో సుదీర్ఘ అనుభవం ఉన్న వారికి పగ్గాలు అప్పగించాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించడంతో కాంగ్రెస్ పార్టీ వీర విధేయుడు, సీనియర్ నాయకుడు నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్ నల్గొండ డీసీసీ అధ్యక్ష పీఠం కోసం ముస్లిం మైనార్టీ కోటాలో తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కనీసం అయిదు సంవత్సరాలు పార్టీలో క్రమశిక్షణతో ఉన్నవారికి అవకాశం ఇవ్వాలని ప్రజాప్రతినిధుల బంధువులకు అవకాశం ఇవ్వకూడదని ఏఐసీసీ నిర్ణయించడంతో దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి నమ్మకంగా పనిచేస్తూ ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు తీవ్రంగా కృషి చేసిన వ్యక్తి, కాంగ్రెస్ పార్టీయే కన్నతల్లిగా భావించే నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణకు మారుపేరు కలిగిన సీనియర్ నాయకుడు ఎంఏ సిరాజ్ ఖాన్ డీసీసీ అధ్యక్ష పదవికి అవకాశం కల్పించాలని దేవరకొండ నియోజకవర్గం కేంద్రంలో జరిగిన సృజన్ అభియాన్ తెలంగాణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వచ్చిన ఏఐసీసీ పరిశీలకులు, నల్గొండ ఇన్చార్జ్ అబ్జర్వర్ బిశ్వాత్ రాజా మహతి కి దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు ఎంఏ సిరాజ్ ఖాన్ మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ జెండాను మోస్తూ కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఎత్తు పల్లాలను ఎదుర్కొంటూ కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్తగా ప్రయాణం మొదలుపెట్టి నేటి వరకు ఎలాంటి పదవులు



మిగతా 2లో

# అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## డిఆర్‌డిఏపిడి వై శేఖర్ రెడ్డి



**కనగల్, అక్టోబర్ 15 (జనంసాక్షి)** అకాల వర్షాలు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎర్రబెల్లి శేఖర్ రెడ్డి రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని ఎస్ లింగోటం, తేల కంటి గూడెం, చర్ల గౌరారం, తిమ్మన్నగూడెం, చెట్ల చెన్నారం గ్రామాలలో మహిళ సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. చర్లగౌరారం ఐకెపి కేంద్రం వద్ద రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ధాన్యం రాశులపై పట్టాలని తప్పకుండా కప్పుకోవాలని కోరారు. ఉదయంనే ధాన్యాన్ని ఆరబెట్టాలని, 17 శాతంలోపు తేమ ఉంటేనే తూకం వేయాలని నిర్వాహకులకు తెలియజేశారు. తాలు, చెత్త, తూర్పారబట్టిన, నాణ్యత కల ధాన్యం ను కేంద్రాలకు తెచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని రైతులకు తెలిపారు. కేంద్రాలకు వచ్చిన ప్రతి రైతు వివరాలను రిజిస్టర్లు లో క్రమ పద్ధతిలో నమోదు చేసి కేంద్రాల వద్ద ఘర్షణ వాతావరణం తలెత్తకుండా పారదర్శకంగా కొనుగోలు చేయాలని నిర్వాహకులతో అన్నారు. బాకీలున్న మహిళా సభ్యురాలు నుంచి రుణాలను నూరు శాతం వసూలు చేయాలని అలా చేసిన గ్రామాలలోనే యాసంగి (రబీ) సీజన్లో ఐకెపి కేంద్రాలకు మంజూరు ఇస్తానని తెలిపారు. ఎక్కువ మొత్తంలో సంఘాలలో బాకీలున్న గ్రామాలలో ఐకెపి కేంద్రాలు రద్దు చేస్తానని పేర్కొన్నారు. ఆర్టిఏ జిల్లా సభ్యులు కే రాజిరెడ్డి, ఎల్లమ్మ గుడి చైర్మన్ సిహెచ్ వెంకట్ రెడ్డి, ఏపీఎం దాసరి మై సే శ్వరరావు, సీసీలు పి ఇదయ్య, విజయలక్ష్మి, ఐకెపి నిర్వాహకులు, జ్యోతి, విజయ, మానస, వివో ఏలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షులుగా అవకాశం కల్పించాలి

ఆశించకుండా నీతి నిజాయితీగా కాంగ్రెస్ పార్టీలో పనిచేశానన్నారు. ఒకానొకప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు కాంగ్రెస్ పార్టీలో నాయకులు ప్రత్యక్ష ఎన్నికల్లో ఎవరు ముందుకు రాకున్నా కూడా శక్తికి మించి ఖర్చులు పెట్టి ఎన్నికల బరిలో దిగి కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాడానన్నారు. నా ప్రతిభను గుర్తించి నామినేటెడ్ పోస్టుల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నాకు అవకాశం కల్పిస్తుందనుకున్నాను. దురదృష్టవశాత్తు నామినేటెడ్ పోస్టులో అవకాశం రాకున్నా కాంగ్రెస్ పార్టీలో సాధారణ వ్యక్తిగానే పనిచేస్తున్నానని అన్నారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రధాన అనుచరుడిగా పేరు ఉన్నప్పటికీ కూడా ఎమ్మెల్యే బాలు నాయక్ తో ఎలాంటి పైరవీలు చేయించుకోలేదన్నారు. నా ప్రతిభ, అనుభవం ఆధారంగానే డిసిసి అధ్యక్ష పదవి ఆశిస్తున్నానని అఖండ మెజార్టీతో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ కోటాలో జిల్లావ్యాప్తంగా ఏకైక మైనార్టీ దరఖాస్తు నాదేనని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నా సేవలను గుర్తించి ముస్లిం సమాజాన్ని గౌరవంగా భావిస్తూ మైనార్టీ కోటాలో డిసిసి అధ్యక్షులుగా అవకాశం కల్పించాలన్నారు. డిసిసి అధ్యక్షులుగా కావలసిన అర్హతలు ఉన్నాయి కాబట్టే డిసిసి అధ్యక్షుడిగా దరఖాస్తు చేసుకున్నానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానంపై తనకు పూర్తిగా నమ్మకం ఉందని డిసిసి అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సిజెఐ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూషి మహేష్ మాదిగ



**భువనగిరి, అక్టోబర్ 15(జనంసాక్షి)** భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయిపై న్యాయవాది అయిన దుండగుడు చేసిన దాడిని ఖండిస్తున్నాం.ఇది కేవలం ఒక వ్యక్తి చేసిన దాడిగా కాకుండా మనువాదం ముసుగులో జరిగిన దాడిగా భావిస్తున్నాం... ఈ దేశంలో సర్వోన్నతమైన న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తికే భద్రత కల్పించలేని పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం ఉన్నది. ఈ విషయాలు దేశ ప్రజలు గమనించాలి.కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉంది. ఈ దేశంలో దళిత బహుజనులకు స్వేచ్ఛగా బ్రతికే హక్కు లేదా..? ఈరోజు సుప్రీంకోర్టులో దాడి చేసిన దుండగుడు ఒక అనా మకుడు కాదు, చదువు లేని వాడు కాదు, ఒక న్యాయవాదై ఉండికూడా మరి హక్కులు చట్టాలు తెలిసి కూడా దాడికి పాల్పడడం అనేది ఒక వ్యక్తికి సాధ్యమయ్యే పని కాదని దేశ ప్రజలు గమనించాలి...అతని వెనుక మనువాదం కుట్ర దాగి ఉన్నదనేది వాస్తవంఅనేది కూడా గమనించాలి. వెంటనే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించి దోషిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నాను. ఈ విషయమై ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న నాయకత్వ ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా ఉద్యమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేసారు.



# దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు సాగాలి

**చౌటుప్పల్ అక్టోబర్ 15 (జనంసాక్షి)** దివ్యాంగులు సమాజంలో మనోధైర్యంతో ముందుకు సాగాలని ఎమ్మార్వో మీరాబాయి అన్నారు.పట్టణ కేంద్రంలోని సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన కర్నాటి స్వప్న-అనిల్ దంపతుల సహకారంతో కండరాల క్షీణత, వెన్నుముక,తీవ్ర వైకల్యం కలిగిన 50 మంది దివ్యాంగులకు బుధవారం జయశ్రీ ఫంక్షన్ హాల్ లో నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులు ధైర్యంగా ఉండాలని,అధైర్య పడొద్దని సూచించారు. చదువుకునే వారు మరింత బాగా చదవాలని,చదువే మన ఎదుగుదలకు ఉపయోగపడుతుందని అన్నారు. దివ్యాంగులు కోరిన విధంగా స్థలం ఇప్పించేందుకు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు బాలకృష్ణ కత్తుల,కోఆర్డినేటర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు



**చింతపల్లి, అక్టోబర్ 15 (జనంసాక్షి)** రైతులు పాడి పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని మండల వైద్యాధికారి డా భాను కిరణ్ తెలిపారు. చింతపల్లి మండల కేంద్రంలో పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలను మండల వైద్యాధికారి డా భాను కిరణ్ వేశారు.. ఆయన మాట్లాడుతూ పాడి పశువుల రైతులకు అక్టోబర్ 15 నుండి నవంబర్ 14 వరకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేయబడును.పాడి రైతులు తమ పశువులకు టీకాలు తప్పనిసరిగా వేయించుకొని ఈ యొక్క టీకాల కార్యక్రమన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. వ్యాధి సోకిన పశువుల నుంచి వైరస్ ప్రబలకుండా పశువుల మంద నుంచి దూరం చేయాలి. పశువుల శాలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలి. ఆరోగ్యకరమైన పశువులకు వ్యాధి నివారణా టీకాలు వేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పశుగణ సహకుడు కే రాహుల్, గణేష్ ,పాల్గొన్నారు ..

# విద్యార్థులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి

## ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి



**కొండమల్లేపల్లి, అక్టోబర్ 15 (జనంసాక్షి):** పిల్లలకు, మహిళలకు ఆరోగ్యకరమైన పోషకాహారం అందించడమే పోషణ్ అభియాన్ లక్ష్యమని ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి అన్నారు. బుధవారం మండల పరిధిలోని గుమ్మడవల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోషణ మాసం సందర్భంగా ఆరు, ఏడు తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు ధాన్యాలు చిరుధాన్యాల ప్రాముఖ్యతపై వ్యాసరచన పోటీలు, పురుషులకు వంటల పోటీలు నిర్వహించి బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి మాట్లాడుతూ ధాన్యాలు, చిరుధాన్యాలు తక్కువ ఖర్చుతో పండించవచ్చని వీటిలో ఎక్కువ పోషకాలు కలిగి ఉంటాయని ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక మాట్లాడుతూ సిరి ధాన్యాలలో ఎన్నో ఖనిజ పోషక విలువలు ఉంటాయని అవి మన శరీరానికి ఎంతో మేలు చేస్తాయని జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుందని శరీరంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచి శక్తిని ఇస్తాయని ఎదుగుదలకు ఉపయోగపడతాయని విద్యార్థులకు వివరించారు. స్థానికంగా లభించే ఆహార పదార్థాలు ఏ కాలంలో వచ్చే పండ్లు ఆకు కూరలు కాయగూరలు ఆ కాలంలోనే తప్పకుండా తీసుకోవాలని వీటి ద్వారా రోగనిరోధక శక్తి పెంపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడబ్ల్యూటి అరుంధతి, ఏడబ్ల్యూహెచ్. సుమతి, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### ఐద్వా మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి



**భువనగిరి, అక్టోబర్ 15(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) భువనగిరి మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి డిమాండ్ చేశారు. ఐద్వా భువనగిరి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సుందరయ్య భవన్లోజరగగా నాగమణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మహిళకు నెలకు 2500 చెల్లిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటి వరకు అమలు చేయలేదని అన్నారు. కళ్యాణలక్ష్మి ద్వారా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామన్నా హామీని కూడా మరిచారని విమర్శించారు. అన్ని రకాల పెన్షన్స్ కూడా పెంచి ఇస్తామని చెప్పి మాట తప్పారని అన్నారు. గ్యాస్ సబ్సిడీ కూడా అందించడం లేదని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల పైన దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు పెరిగాయని ఆవేదన వెలిబుచ్చారు. మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తెచ్చి భారత రాజ్యాంగంలో ఉన్న మహిళల హక్కులను కాలరాయాలని చూస్తున్నారని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా మహిళలు ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని నాగమణి పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా గ్రామస్థాయిలో మహిళల సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం రానున్న కాలంలో గ్రామ కమిటీల నిర్మాణం ద్వారా ఉద్యమాలు, పోరాటాలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షురాలు రాసాల నిర్మల అధ్యక్షత వహించగా ఈ సమావేశంలో మండల నాయకురాలు కొండ హైమావతి, అన్నంపట్ల బాలమణి తదితరులు పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న బిజెపిని గ్రామీణ స్థాయిలో ప్రజలు తిప్పికొట్టాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

**రామన్నపేట, అక్టోబర్ 15 (జనంసాక్షి):**
బీసీ రిజర్వేషన్లను అమలు కాకుండా కుట్ర చేస్తున్న బిజెపి అవకాశవాద వైఖరిని గ్రామీణ స్థాయిలో ప్రజలు తిప్పి కొట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి రాష్ట్ర గవర్నర్, రాష్ట్రపతికి పంపి నెలలు గడుస్తున్న వాటిని ఆమోదించకుండా ఉద్దేశ పూర్వకంగా ఆలస్యం చేస్తూ ఎన్నికలను గందరగోళపరుస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు ఆమోదం తెలిపినా గవర్నర్ ఎందుకు సంతకం పెట్టలేదో రాష్ట్ర ప్రజలకు జవాబు చెప్పాలని అన్నారు. గవర్నర్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి ఏజెంట్లుగా పనిచేస్తున్నారని విమర్శించారు. బిజెపి గత కాలం నుండి రిజర్వేషన్లకు, రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు బలుగూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, బోయిని ఆనంద్, మండల కమిటీ సభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్, భావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, గొరిగె సోములు, గాదె నరేందర్, తొలుపునూరి శ్రీనివాస్, వేముల సైదులు, ఎండి రషీద్, మేడి గణేష్,డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు శానకొండ రాము, మెట్టు శ్రవణ్ కుమార్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, శానగొండ వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి జితేందర్, కూనూరు మల్లేశం,గుండాల ప్రసాద్, బొడిగె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### అభాగ్యులకు ఆపద్బాంధవుడిగా

## నిలుస్తున్న అనంతచారి

### పేదలకు బియ్యం నిత్యా నిత్యవసర సరుకుల పంపిణీ

**వేములపల్లి అక్టోబర్ 14 (జనంసాక్షి)**
నిత్యం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఊరిలో ఎవరికీ ఎలాంటి ఆపద వచ్చిన ఆపద్బాంధవుడిగా ఆదుకుంటూ సామాజిక సేవలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారు వేములపల్లి మండలం సెట్టిపాలెం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త అనంత చారి.ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అనంత చారి సేవన రతిని గ్రామ ప్రజలు కొనియాడుతున్నారు, ఇటీవల గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికయితే తాను అమలు చేసే మ్యానిఫెస్టోను ప్రకటించిన అనంతచారి అందులో భాగంగా గ్రామ పంచాయతీలోని వృద్ధులకు దివ్యాంగులకు నెలకు సరిపోను 25 కేజీ ల బియ్యం , నిత్యావసర వస్తువులను శెట్టిపాలెం గ్రామానికి చెందిన అభాగ్య వృద్ధురాలు లక్ష్మమ్మ కి 25 కేజీ ల బియ్యం ,నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ



శెట్టిపాలెం గ్రామ పంచాయితీ లో ఎవరికి ఏ ఆపద వచ్చినా తాను జీవించి ఉన్నంత కాలం వరకు తన వంతు సహాయం అందజేస్తానని ఆయన అన్నారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

### బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి

**రామన్నపేట, అక్టోబర్ 15 (జనంసాక్షి):**



అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలని బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అధికారులు అవసరమైన మేరకు టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు రైతులకు అందుబాటులో ఉంచి సహకరించాలని అన్నారు.వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అకాల వర్షాలతో ధాన్యం తడిసి రైతులు ఎక్కడా నష్టపోకుండా కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.



## ప్రతి ఒక్కరు సేవా భావాన్ని కలిగి ఉండాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**
లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఈ రీజియన్ ఫైవ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట అధ్యక్షులు మిర్యాల సుధాకర్ మనమరాలు సోమిశెట్టి అమృత పుట్టిన రోజు సందర్భంగా, దండ రంగమ్మ జ్ఞాపకార్థం దండ శ్యాంసుందర్ రెడ్డి అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ లో బుధవారం బిల్డింగ్ నిర్మాణ ఉపాధి కార్మికులకు అల్పాహారంను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా భావాన్ని కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జీఎంటీ కోఆర్డినేటర్ గుడిపురి వెంకటేశ్వరరావు,ఆర్సీ కొండ సంతోష్, జడ్సీ కొండపల్లి లక్ష్మారెడ్డి, అసోసియేట్ ఎడిటర్ పెండెం చంద్రశేఖర్,ఆర్ఎస్ ఫణి కుమార్, సెక్రటరీ గుండా లక్ష్మయ్య, ట్రెజరర్ పాశం అనంతరావు, త్రివేణి హరి, మిరియాల రామ్మూర్తి, మిర్యాల వెంకటేశ్వర్లు,రవి,డోనర్స్ దండ శ్యాంసుందర్ రెడ్డి,దండ ఉపేందర్ రెడ్డి,రిటైర్డ్ టీచర్స్ మరకాల వెంకట్ రెడ్డి,వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య రక్షణే లక్ష్యంగా పోషన్ మాన్

**దేవరకొండ,అక్టోబర్ 15 (జనంసాక్షి)**
పోషక ఆహారాలు ఆరోగ్యకరమైన జీవితానికి ఎంతగానో ఉపయోగపడతాయని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ తెలిపారు. బుధవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు దేవరకొండ ఆధ్వర్యంలో పోషణ్ మాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషణ మాసం అనేది దేశవ్యాప్తంగా పోషకాహారంపై అవగాహన కల్పించడం, పిల్లలు, గర్భిణులు, బాలింతలు, యువతుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి చేపడుతున్న ఒక గొప్ప కార్యక్ర మమని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా సామూహిక శ్రీమంతాలు , అన్న ప్రాసనలు, అక్షరాభ్యాసాలు నిర్వహించారు.స్థానిక సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో డానియల్, తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.








## సీపీఐ నాయకులకు ఏఐటీయూసీ ఘన స్వాగతం



చౌటుప్పల్ అక్టోబర్ 15 (జనం సాక్షి) నూతనంగా సీపీఐ జాతీయ కార్యదర్శిగా ఎన్నికై తొలిసారి చౌటుప్పల్‌కు వచ్చిన పల్లా వెంకట్ రెడ్డి, సీపీఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డికి ఏఐటీయూసీ సివిల్ సప్లై హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కురిమిద్ద శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, కళ్లెం కృష్ణ, బోడ సుదర్శన్, పెరబోయిన మహేందర్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, సీపీఐ పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, సివిల్ సప్లై హమాలీ యూనియన్ అధ్యక్షులు పాపగల్ల శంకరయ్య, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరు వెంకటేష్,నాయకులు రాంలింగయ్య,సివిల్ సప్లై హమాలీలు పాల్గొన్నారు.

# ఘనంగా చిరస్మరణీయుడు కామ్రేడ్ చలమాల సూర్యనారాయణ 43 వర్ధంతి



**పెనుబల్లి, అక్టోబర్ 15(జనంసాక్షి)**
స్థానిక సిపిఎం కార్యాలయంలో కామ్రేడ్ చలమాల సూర్యనారాయణ 43వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు, సిపిఎం సీనియర్ నాయకులు తాండరాజేశ్వరావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో సూర్యనారాయణ చిత్రపటానికి, సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు, జాజిరి శ్రీనివాసరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, గౌడ సంఘం మండల అధ్యక్షులు కమలాకర్ రావు, టిఆర్ఎస్ మండల నాయకులు వంగా గిరిజాపతి రావులు పూలదండలు వేసి ఘనంగా నివాళు లర్పించారు, అనంతరం సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు నిర్మాణానికి చలమాల సూర్యనారాయణ చేసిన సేవలు చిరస్మరణీయమని, పేద కార్మిక వర్గం కోసం, వ్యవసాయ కూలీల కోసం, సన్నా చిన్నకారు రైతాంగం కోసం ఆనాడే భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చరిత్ర చలమాల సూర్యనారాయణ కి ఉందని, గత నలభై మూడు సంవత్సరాల కాలంలో ఆయన చేసిన పోరాటాలనే భవిష్యత్తు తరాల కోసం కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ ముందుకు తీసుకెళ్తామని ఆయన అన్నారు. ఈ సభ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పంది వెం కటేశ్వరరావు మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల యొక్క సొసైటీల ఏర్పాట్లు కోసం ఆనాడు జరిగిన పోరాటాల్లో సూర్యనారాయణ ముందున్నారని అన్నారు, ఈడ కమలాకర్ రావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, చలమాల విఠల్ రావు మాట్లాడారు గాయం తిరుపతిరావు , రిటైర్డ్ టీచరు గోపిశెట్టి వెంకటేశ్వరరావు, బీసీ సంఘం నాయకులు అన్నపురెడ్డి శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు వంగా గిరిజాపతిరావు, మల్లెల శ్రీనివాసరావు, వేముల నరసింహారావు, లక్ష్మీనారాయణ,సిపిఎం నాయకులు చెమట విశ్వనాథం చలమాల నరసింహారావు, మిట్టపల్లి. నాగమణి, చిట్టి మొదలు కృష్ణ, కల కోట వెంకటేశ్వర్లు, కండె సత్యం, గుడిమెట్ల బాబు, పోతిని సత్యనారాయణ, చలమాల జ్యోతి, రజిని, లక్ష్మీ, వీరస్వామి, తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి దరఖాస్తు చేసుకోండి

**ఖమ్మం, (జనంసాక్షి):**
ముదిగొండ మండల పరిధిలోని రైతులు వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి దరఖాస్తు మండల వ్యవసాయ అధికారి సరిత తెలిపారు. మ్యాన్యువల్ స్ప్రేయర్లు - 230, పవర్ స్ప్రేయర్లు - 32, పవర్ టిల్లర్ లు -1, బ్రష్ కట్టర్లు 2, పవర్ పీడర్ - 1 లను ఈ యాంత్రికరణ పథకంలో రైతులకు అందించనున్నామని వివరించారు. వీటికోసం ఈనెల 24వ తేదీ వరకు వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. చిన్న, సన్నకారు, ఎస్సీ, ఎస్టి, మహిళా రైతులకు 50 శాతం, పెద్ద రైయలకు 40 శాతం సబ్బిడి మీద వీటిని అందించనున్నట్లు తెలిపారు.

# ఇద్దరు వ్యక్తుల నుండి గంజాయి స్వాధీనం

## అరెస్ట్ చేసి కోర్టు హాజరు పరిచారు

## కామేపల్లి ఎస్సై పి శ్రీకాంత్

**కామేపల్లి,అక్టోబర్15(జనం సాక్షి):-**
మండలంలో ఇద్దరు వ్యక్తులు నుండి ఒక కేజీ 485 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పి శ్రీకాంత్ బుధవారం విలేకరులకు తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు మేరకు ఇలా ఉన్నాయి.మండలంలోని ముచ్చర్ల క్రాస్ రోడ్ వద్ద మంగళవారం రాత్రి ఎస్సై తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వారిని పట్టుకుని వారి వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా అందులో గంజాయి ప్యాకెట్లు ఒక కేజీ 485 గ్రాములు లభించిందని దీని విలువ రూ 74,250 రూ ఉంటుందని వారి వద్ద పల్సర్ బైక్ వాహనం,రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరు ఇద్దరూ కామేపల్లి మండల పరిధిలోని జాస్తి పల్లి గ్రామానికి చెందిన పల్లపు వేణు ముచ్చర్ల గ్రామానికి చెందిన షేక్ యాసిన్ గా గుర్తించి వారిని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై పి శ్రీకాంత్ వివరించారు. వీరు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన అభి అనే వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసుకొని వస్తున్నారని వివరించారు.కారేపల్లి రూరల్ సిఐ తిరుపతిరెడ్డి సూచన మేరకు వారిపై కేసు నమోదు చేసి ఖమ్మం కోర్టు రిమాండ్ కు తరలించినట్లు. అభి అనే వ్యక్తి పరారీ లో ఉన్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.



# గర్భిణీ స్త్రీలకుసామూహిక శ్రీమంతాలు

కల్లూరు అక్టోబర్ 15(జనం సాక్షి)
ఐసిడిఎస్ కల్లూరు ప్రాజెక్ట్ పరిధిలోని చంద్రుపట్ల సెక్టార్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పోషణ మాస ఉత్సవాలు బుధవారం కోలాహలంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుజాత గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, ఆరు సంవత్సరాల పిల్లలు రక్తహీనతకు గురికాకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పిల్లల్లో మానసిక, శారీరక ఎదుగుదల కొరకు పిల్లలకు మంచి అలవాట్లు, ప్రీ స్కూలు కృత్యాలు,కార్యక్రమాలు గురించి అవగాహన కల్పించడం జరిగినది. బరువు తక్కువ పిల్లల్ని గుర్తించి లోప పోషణ లేకుండా ఎన్. ఆర్ .సి. కి రిఫర్ చేసి వైద్యుల పర్యవేక్షణతో బాలామృతం ప్లస్సు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించడం జరుగుతుందని అందరూ వినియోగించుకోవాలని అందరూ ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ సుజాత ., పంచాయతీ సెక్రటరీ లక్ష్మణ్ రావు ,అంగన్వాడి టీచర్లుజ్యోతి , పద్మ , క్రిష్ణ వేనీ, మంగ మణి, లక్ష్మి, యశోద ఆయాలు,ఆశా వర్కర్లు తల్లులు పిల్లలు పాల్గొన్నారు



# ఉపాధ్యాయులకు సృజనాత్మకత అవసరం

**ఖమ్మం, (జనంసాక్షి):**
మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకులపాఠశాల రఘునాథపాలెం (బాలురు)లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న జి లివిన్ స్టన్ తయారుచేసిన సోషల్ స్టడీస్ మంత్లీ మ్యాగజిన్ నీ ఉమ్మడి ఖమ్మం జిల్లా బీసీ గురుకులాల ఆర్ సి ఓ రాంబాబు గారు ఆవిష్కరించారు ఆయన మాట్లాడుతూ నేటి సోషల్ మీడియా యుగంలో ఉపాధ్యాయులకు సృజనాత్మకత అవసరమని అది బోధనలో సులభతరం చేస్తుందని విద్యార్థులని ఆకట్టుకుంటుందని అన్నారు. లివింగ్ గారు మాట్లాడుతూ ఆర్ సి ఓ గారు చేతుల మీద ఆవిష్కరించినందుకు సంతోషంగా ఉంది అని మరియు మ్యాగజిన్ తయారీ చేయటానికి నన్ను ప్రోత్సహించిన మా పాఠశాల ప్రిన్సిపాల్ రాము గారికి ఏటీపీ భాషా సార్ కి తోటి ఉపాధ్యాయుల అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాము గారు పాల్గొన్నారు.

# సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## ఎంఏవో వినయ్ కుమార్



**బోనకల్ ,అక్టోబర్ 15 (జనంసాక్షి):**
బోనకల్ మండల వ్యవసాయ విస్తరణ అధికారి పి వినయ్ కుమార్ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులందరికీ వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025-26 కింద బోనకల్ మండలంకు మాన్యువల్ స్ప్రేయర్లు - 230 , పవర్ స్ప్రేయర్లు - 32, పవర్ టిల్లర్ - 1,బ్రష్ కట్టర్ - 2, పవర్ విడర్ - 1 కేటాయించారన్నారు. దీనికి గాను ఈనెల 17వ తేదీ నుండి 24వ తేదీ వరకు బోనకల్ మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అప్లికేషన్లు తీసుకుంటామని తెలిపారు. చిన్న సన్నకారు ఎస్సీ ఎస్టీ మరియు మహిళ రైతులకు 50% సబ్సిడీ, పెద్ద రైతులకు 40% సబ్సిడీ మీద ఇవ్వబడును. దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్కు ,రైతు యొక్క ఫోటో జత చేయాలని తెలిపారు.

# కీబో క్రిప్టో డిజిటల్ కరెన్సీ ఐదవ వార్షికోత్సవంలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం




**టేకులపల్లి,అక్టోబర్ 15 ( జనంసాక్షి):**
కీబో క్రిప్టో కరెన్సీ ఐదవ వార్షికోత్సవం బుధవారం టేకులపల్లిలో సీఈవో కణతాల వసంతరావు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై ఆయన చేతుల మీదుగా కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా కీబో క్రిప్టో సీఈవో కనతాల వసంతరావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సుమారుగా 28 వేల క్రిప్టో కరెన్సీ ఉన్న అందులో ఏ ఒక్కటి కూడా యుటిలిటీ అనేది ఇవ్వడం లేదన్నారు. భారతదేశ ముద్దుబిడ్డ కీబో క్రిప్టో ఎండి కిలపర్తి వెంకట్రావు ప్రపంచ వ్యాప్తంగా ఢీ కాయిన్ డి సెంట్రల్ కాయిన్ గా ఓన్ బ్లాక్ చైన్ టెక్నాలజీ తో యుటిలిటీకి అవకాశం కల్పించబోతున్నారన్నారు. ఈ కైను ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 4న దుబాయి లో లిస్టింగ్ చేయబోతున్నారని, భారతదేశ ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తుందని, ఇంటర్నేషనల్ ఎక్స్ఛేంజీలలో లిస్టింగ్ చేయబోతున్నారన్నారు. అదే విధంగా రాబోయే రోజుల్లో యువత మొత్తండిజిటల్ కరెన్సీని వైపు యువత పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనబత్తుల సైదులు, డాక్టర్ పొనకంటి ఉపేందర్ రావు, బుర్ర ధర్మయ్య గౌడ్, లక్కినేని శ్యాంబాబు, దొడ్డ సత్యనారాయణ, పోరండ్ల జానకి,కంద స్వామి,లక్ష్మణ్, సెరప మోహన్ సాగర్,చింతల సురేష్ గుగులోతు రాజు, కుంజ రామనాథం, కూరాకుల లక్ష్మీనారాయణ,చీమల రామకృష్ణ,బింగి కృష్ణ, కనకరాజు, పూనెం సూరి బాబు, పూజారి చక్రవర్తి రెడ్డి, రాందాస్ నాయక్ తదితరులు కీబో కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధి కోసం సొంత ఖర్చుతో టీవీ ఏర్పాటు చేసిన హెడ్మాస్టర్ సలీమా

### అభినందించిన ఎంఈఓ



**మిర్యాలగూడ, అక్టోబర్ 15,( జనంసాక్షి)**
మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా మెరుగైన విద్య అందించడం కోసం, తన సొంత డబ్బులు వెచ్చించి పాఠశాలకు టీవీ బహుకరించారు మండలంలోని ఉట్లపల్లి ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయురాలు ఎస్.కె సలీమా. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా డిజిటల్ తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులకు సులభతరంగా పాఠాలను బోధిస్తున్నారు. దాని కనుగుణంగా ఇటీవల పదోన్నతి పై ప్రధానోపాధ్యాయురాలుగా వచ్చిన సలీమా 20వేల విలువైన టీవీ ని పాఠశాలలో ఏర్పాటు చేయించింది. బుధవారం మండల విద్యాధికారి లావూరి బాలు నాయక్ పాఠశాలను సందర్శించి డిజిటల్ బోధనను ప్రారంభించారు. ఈ సందర్భంగా చదువులో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యాభివృద్ధి కోసం విద్యార్థులకు సులభంగా దృశ్య శ్రవణం ద్వారా విషయ అవగాహన పొందుటకు తన సొంత ఖర్చుతో టీవీ ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయురాలు సలీమాను ప్రత్యేకంగా అభినందించారు. దాతల సహకారం అభినందనీ యమన్నారు. ఇదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఉన్నారు.



## కార్తీక మాసంలో పుణ్యక్షేత్రాలకు బస్సులు

**ఖమ్మం, (జనం సాక్షి):**
కార్తీక మాసం సందర్భంగా భక్తుల కోరిక మేరకు పుణ్యక్షేత్రాలుకు బస్సులు నడుపుతున్నట్లు ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్ తెలిపారు. ఖమ్మం రీజినల్ మేనేజర్ ఆఫీస్ కార్యాలయం నందు రీజియన్ లో ఉన్న ఏడు డిపో మేనేజర్లు, సూపర్వైజర్లతో సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు. కార్తీక మాసంలో పుణ్యక్షేత్రాలైన అన్నవరం, పంచారామాలకు సూపర్ లగ్జరీ, డీలక్స్, ఎక్స్ప్రెస్ సర్వీసులను కార్తీక మాసంలో ప్రతి ఆదివారం సాయంత్రం 8 గంటలకు జిల్లాలోని అన్ని బస్ స్టేషన్ నుండి బయలుదేరేలా అన్ని ఏర్పాట్లు చేయాలని డిపో మేనేజర్లకు సూపర్వైజర్ కు ఆదేశాలు జారీ చేశారు. పంచారామాలు, అన్నవరానికి సంబంధించిన పోస్టర్లు రీజనల్ మేనేజర్ కార్యాలయం నందు రీజనల్ మేనేజర్ సరిరామ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్య, పర్సనల్ ఆఫీసర్ సంపత్, డిపో మేనేజర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

**పంచారామాలు వెళ్ళుటకు చార్జీల వివరాలు**
పెద్దలకు 2300.00
పిల్లలకు 1200.00 రూపాయలు
అన్నవరం వెళ్ళుటకు చార్జీలు
పెద్దలకు 750.00
పిల్లలకు 420.00 రూపాయలు

## ఏజెన్సీ ప్రాంత ప్రజలకు పోలీసు శాఖ అండగా ఉంటుంది

**జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది : అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్**



**చర్ల జనంసాక్షి**
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు చర్ల మండలంలోని ఛత్తీస్గఢ్ రాష్ట్ర సరిహద్దు గ్రామమైన ఎర్రంపాడు గ్రామాన్ని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్ మరియు భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ సందర్శించారు. CRPF 141Bn అసిస్టెంట్ కమాండెంట్ వివేక్ రంజన్,చర్ల సీఐ రాజు వర్మ మరియు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి మావోయిస్ట్ ప్రభావిత గ్రామం లోని 250 కుటుంబాలను సందర్శించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న ఈ గ్రామ ప్రజలకు nestle కంపెనీ వారి సహకారంతో నిత్యావసర వస్తువులను అందించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ గారి సారథ్యంలో ఏజెన్సీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.ఇందులో భాగంగానే జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసించే అదీవాసీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వర్షాల అనంతరం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. డెంగీ,మలేరియా వంటి విషజ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అభివృద్ధి నిరోధకులైన నిషేధిత మావోయిస్టులకు ఎవ్వరూ సహకరించవద్దని కోరారు. ప్రత్యక్షంగా నైనా, పరోక్షంగా నైనా మావోయిస్టులకు సహకరిస్తే,అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొనబడతాయని అన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించడానికి ముందుకొచ్చిన nestle కంపెనీ వారికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## రైతులు తమ పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు వేయించాలి

### మండల పశువు వైద్యాధికారి డాక్టర్ జి.నాగులు

**కామేపల్లి,అక్టోబర్15(జనం సాక్షి):**
కామేపల్లి మండల పరిధిలోని రైతులు తమ పశువులకు వెంటనే గాలి కుంటు వ్యాధి టీకాలు వేయించుకోవాలని మండల పశు వైద్య అధికారి డాక్టర్ జి.నాగులు విజ్ఞప్తి చేశారు. జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా నేటి నుండి నెల రోజులు పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు. బుధవారం మండలంలోని గోపాలపురం, రామకృష్ణాపురం గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు పోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమ పశువులకు తరచుగా వచ్చే వివిధ రకాల వ్యాధులకు పశు వైద్యశాలలో డాక్టర్ సంప్రదించి వైద్యం చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ఎన్ రాంబాబు, శిరీష,వంశీ,ధర్మ,జానీ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## విలేఖరి శ్రీనివాసచారి కి పరామర్శ

**- బీసీ సంఘం, బిజెపి, సిపిఐ పార్టీల నాయకులు**



**బూర్గంపహాడ్ అక్టోబర్ 15 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల "జనంసాక్షి" విలేకరి శ్రీనివాస చారి కి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆయనను జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు మహంకాళి రామారావు, ప్రధాన కార్యదర్శి బెజ్జంకి కనకాచారి, బిజెపి జిల్లా కార్యదర్శి కేశగాని శ్రీనివాస గౌడ్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మరియు సారపాక పట్టణ కార్యదర్శి పేరాల శ్రీనివాసరావు, బీసీ సంఘం కార్యదర్శి చీమలపాటి కోటేశ్వర రావు లు బుధవారం ఆయనను పరామర్శించారు. వైద్య చికిత్సల అనంతరం ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చిన విలేఖరి శ్రీనివాసచారి విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసి వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో బిసి సంఘం విద్యార్థి సంఘం అధ్యక్షులు జమ్మి సాయిరాం, బీసీ సంఘం నాయకులు ఆకుల రఘు, విలేఖరి రాంప్రసాద్, మైనారిటీ విభాగం షేక్ మీరా లు తదితరులు ఉన్నారు. ఆయన గాయాల నుండి త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షనిస్తున్నట్లు తెలిపారు.



## క్రీడాకారుడికి 'అజీమ్' ప్రోత్సాహం

### రూ.10 వేలు విలువచేసే క్రికెట్ బ్యాట్ అందజేత

భద్రాచలం అక్టోబర్ 15 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని తేజ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీకి చెందిన నక్క రుద్విక్ కు రూ.10 వేలు విలువ చేసే క్రికెట్ బ్యాట్ ను భద్రాచలం పట్టణ ప్రముఖులు, భద్రాచల రోటరీ క్లబ్ కమింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె అజీమ్ అందజేశారు. స్థానికంగా బుధవారం జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు... క్రికెట్ బ్యాట్ అందజేసిన అనంతరం ఎస్కే అజీమ్ మాట్లాడుతూ క్రికెట్ లో విశేషంగా రాణిస్తున్న నక్క రుద్విక్ ను ప్రోత్సహించినట్లు తెలిపారు. భవిష్యత్తులో దేశవాళి క్రికెట్లో రుద్విక్కు రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఇటువంటి యువకులను ప్రోత్సహించడానికి స్థానికులు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ నిర్వాహకులు తేజ, క్రీడాకారుల పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# కొర్లగూడెంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభం

**కల్లూరు అక్టోబర్ 15 (జనంసాక్షి):** మండలంలోని కొర్లగూడెం గ్రామంలో జిల్లా పశువైద్య , పశు సంవర్ధక శాఖ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని కల్లూరు చైర్మన్ భాగం నీరజ దేవి, జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ బోడెపుడి శ్రీనివాస్ బుధవారం ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నజిల్లా పశువైద్యాధికారి డాక్టర్ బోడేపూడి శ్రీనివాస్ మాట్లాడుతూ అక్టోబర్ 15 నుండి ప్రారంభమైన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నెల రోజుల పాటు ప్రతి గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. పాడిరైతులు తమ పశువులన్నిటికీ టీకాలు వేయించాలని సూచించారు. గాలికుంటువ్యాధి అంటూ వ్యాధి అని, వ్యాధి సోకితే పశువులకాలి గిట్టలులో, నోటిలో పుండ్లు ఏర్పడి మేత తినక నీరసించి పోతాయని, వ్యాధి ముదిరితే ప్రాణాపాయం కలుగుతుంది, అన్నారు. చూడి పశువులు ఈసకు పోవడం జరుగుతుందని, పాడిపశువులలో పాలదిగుబడి పూర్తిగా తగ్గుతుంది అని తెలిపారు పశువులలో మరణాల రేటు తక్కువ ఉన్నప్పటికీ రైతులకు ఆర్థికంగా భారీ నష్టం కలుగుతుందని తెలిపారు.చికిత్స కంటే నివారణ మేలు అని గ్రామంలో 100 శాతం పశువులకు టీకాలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యదికారిని డాక్టర్ మమత, కందుకూరు పశువైద్యాధికారిని డాక్టర్ సఫియా, పశువైద్య సిబ్బంది శ్రీనివాస్ వి.యల్. ఓ, కె రామకృష్ణ యల్. యస్. ఏ, ఆమనీ వి. ఏ, సిబ్బంది నయీమ్, శ్రీను, నాగరాజు, గోపాలమిత్రులు, రైతులు మట్టా రామకృష్ణ, బి లక్ష్మారెడ్డి, బైరెడ్డి వెంకటరెడ్డి, కాకర్ల సత్యనారాయణ రెడ్డి,మట్టా వీరయ్య తదితరులు పాల్గొన్నారు.





# లింగ నిర్ధారణ చేసే హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలి

**ఖమ్మం, (జనంసాక్షి):** లింగ నిర్ధారణ చేసే ప్రైవేట్ హాస్పిటల్స్ పై కఠిన చర్యలు తీసుకొని వారి లైసెన్స్ శాశ్వతంగా రద్దు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి డిమాండ్ చేశారు. ప్రగతిశీలా మహిళా సంఘం బృందం లింగ నిర్ధారణ చేస్తున్న హాస్పిటల్స్ లైసెన్సు పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం కలెక్టర్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో లింగ నిర్ధారణ చేసి గర్భంలోనే పసి గుడ్డుని చితిమేస్తున్న హాస్పిటల్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలని అనేకమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అధికారులు నామమాత్రంగానే తనిఖీ చేసి లైసెన్సులు రద్దు చేసి మరల వారికి పరిమిషన్స్ ఇవ్వడం జరుగుతుంది. వారు హాస్పటల్ పేర్లు మార్చి వాళ్ళ పలుకుబడిని ఉపయోగించి మరల హాస్పిటల్స్ తెరిచే ప్రయత్నం చేస్తున్నారు. ఆడపిల్లలు పసి పిల్లల ప్రాణాలతో సొమ్ము చేసుకుంటున్నా హాస్పిటల్ లను శాశ్వతంగా మూసివేయాలి. కొందరు అధికారుల రాజకీయ నాయకుల అండ దండలతో చట్ట విరుద్ధంగా లింగ నిర్ధారణ చేసి భృణ హత్యలకు పాల్పడుతున్న హాస్పిటల్ పై కఠిన చర్యలు తీసుకొని లైసెన్స్ ను శాశ్వతంగా రద్దు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు ఝాన్సీ పిఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి ప్రతాపనేని శోభ, పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు బందెల లలిత, గోకినపల్లి సరోజిని, ఉమా, లాలమ్మ, పాల్గొన్నారు.



# ఖమ్మం లొ జరిగిన విశ్వహిందు పరిషత్ విశిష్ట వ్యక్తుల సమావేశంలో పెనుబల్లి బాధ్యులు

**పెనుబల్లి, అక్టోబర్ 15(జనంసాక్షి)** ఖమ్మంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోనాల రామకృష్ణ ఆధ్వర్యంలో బుదవారం జరిగిన వివిధ మండలాలకు చెందిన విశ్వ హిందూ పరిషత్ విశిష్ట వ్యక్తుల సమావేశంలో పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామానికి చెందిన విశ్వహిందూ పరిషత్ పెనుబల్లి బాధ్యులు గోదా శ్రీనివాసరావు,పొట్లపల్లి వెంకటేశ్వరరావు,సత్తెనపల్లి వైకుంఠాచారి, నాయుడు శ్రీలక్ష్మి పాల్గొన్నారు.



# పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ప్రారంభం

**చంద్రుగొండ, అక్టోబర్ 15 (జనంసాక్షి)** పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం వారం నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమం నవంబర్ 15వ తేదీ వరకు కొనసాగనుంది. కార్యక్రమం లో భాగంగా ఈరోజు చంద్రుగొండలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు చేయడం జరిగింది. మండల పశువైద్యాధికారి డాక్టర్ వి. సంతోష్ మాట్లాడుతూ నాలుగు నెలలు నిండిన ఆవు జాతి, గేదె జాతి పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు చేయించుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ వి. సంతోష్, ఎల్ఎస్ఏ ఎం.డి. సలీం, ఈశ్వరయ్య, భీముడు, గోపాలమిత్రాలు శ్రీనివాస్, నరేష్, సురేష్, ప్రసాద్, దాసు తదితరులు పాల్గొన్నారు.

# గాలి కుంటు వ్యాధి నివారణ పశు వైద్య శిబిరాలు విజయవంతం





**మధిర అక్టోబర్ 15 (జనం సాక్షి):** మధిర మండలంలో సిద్ధినేనిగూడెం దెందుకూరు గ్రామాలలో బుధవారం జాతీయ పశు వ్యాధుల నివారణలో భాగంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ శిబిరాలు మండల వైద్యాధికారి ఉమా కుమారి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ అన్ని గ్రామాలలో వైద్య బృందాలతో పశుపోషకులు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా చేయించాలని గాలికుంటు అంటువ్యాధి సోకిన పశువులు అధిక జ్వర తీవ్రతతో నోట్లో పొక్కులు పుండ్లుగా మారి నొప్పి వలన మేత, నీరు తీసుకోకుండా నీరసంచి పోతాయని, ఎడ్లు వ్యవసాయ పనులకు సహకరించ లేవని తెలిపారు. ముందు జాగ్రత్తగా ప్రతి ఒక్కరూ తమ పశువులకు టీకాలు వేయించాలని తెలిపారు. వ్యాధి సోకకుండా పశువుల పాకలను ప్రతిరోజు శుభ్రపరిచి అపరిశుభ్రంగా లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుపోషకులు సూరంశెట్టి కిషోర్, కటికల సత్యనారాయణ రెడ్డి, వేల్పుల గోపి, కొంగల వెంకట కృష్ణారావు, వట్టి కొండ నాగేశ్వరరావు, ఈదర వేణు, యడ్లపల్లి సీతారామయ్య, పగిడిపల్లి శ్రీను, కందుకూరి మోహన్రావు, బంకా నాగేశ్వరరావు మరియు పశు వైద్య సిబ్బంది గోపాల మిత్రులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతాలు, అక్షరభ్యాసాలు



**పెనుబల్లి, అక్టోబర్ 15(జనంసాక్షి)** పెనుబల్లి మండలం చింతగూడెం సెక్టార్ కుప్పెనగుంట్ల గ్రామపంచాయతీ సీతారాంపురం గ్రామంలో బుధవారం ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామంలోని పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు, అనంతరం గర్భిణీలకు, పిల్లల తల్లులకు, పాలు తాగే పిల్లలకు, ఉపయోగపడే పోషకాహార పదార్థాలను ప్రదర్శించారు, కార్యక్రమంలో ఐసిడి ఎస్ సూపర్వైజర్ ఎం మల్లీశ్వరి, అంగన్వాడీ టీచర్లు యు అనిత, పి జయలక్ష్మి,ఎస్ అనురాధ, సి హెచ్ పద్మ, ఏ హిమబిందు, అంగన్వాడీ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్కేటింగ్ కు స్మార్ట్ కిడ్జ్ విద్యార్థిని ఎంపిక

## పసుపులేటి వీక్షకు స్కేటింగ్ లో పతకాల పంట




**ఖమ్మం అక్టోబర్ 15, (జనంసాక్షి) :** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఒకటో తరగతి విద్యార్థిని పసుపులేటి వీక్ష జాతీయస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికై జిల్లా ఖ్యాతిని ఇనుమడింప చేసింది. పాఠశాల చిన్నారి వీక్ష హైదరాబాదులో నిర్వహించిన తెలంగాణ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ 2025 రాష్ట్ర స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలలో రెండు విభాగాలలో పతకాలను సొంతం చేసుకుంది. 400 మీటర్ల రోలర్ స్కేటింగ్ లో సిల్వర్ మెడల్, మరో విభాగం 600 మీటర్ల స్కేటింగ్లో మరో సిల్వర్ మెడల్ ను సాధించి డిసెంబర్ లో జరిగే జాతీయ స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపికైంది. అదేవిధంగా జిల్లాస్థాయి స్కేటింగ్ పోటీలలో 600 మీటర్ల విభాగంలో గోల్డ్ మెడల్ ను, 400 మీటర్ల స్కేటింగ్ విభాగంలో సిల్వర్ మెడల్ ను సాధించింది. పలు విభాగాలలో రోలర్ స్కేటింగ్ లో వరుసగా పతకాల పంట పండించిన చిన్నారి పసుపులేటి వీక్షను పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మెడల్స్ అందించి అభినందించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతోపాటు క్రీడా, సాంస్కృతిక, సాంప్రదాయ అంశాలలో ప్రత్యేకంగా తర్ఫీదు ఇస్తున్నామన్నారు. అందువలన పాఠశాల చిన్నారులు వివిధ జాతీయ,రాష్ట్ర ,జిల్లా స్థాయి పోటీలలో నైపుణ్యాలను ప్రదర్శించి బహుమతులను పొందుతున్నారని తెలిపారు. చిన్నారి పసుపులేటి వీక్ష జాతీయ స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందని తెలియజేశారు. పసుపులేటి వీక్ష ను పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు అభినందించారు.

## నీటి ప్రవాహానికి పిడిఎస్ బియ్యం

# ట్రాక్టర్ బోల్తా



**తుంగతుర్తి అక్టోబర్ 15 (జనం సాక్షి)** మండల పరిధిలోని సంగేం గ్రామం వద్ద బుధవారం హమాలీలు 60 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ట్రాక్టర్లు లో చేసుకొని వెంకే పెల్లి గ్రామంలోని డీలర్ షాపుకు తీసుకు వెళుతున్న క్రమంలో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా కొట్టింది.ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో సంగేం వెంకపెల్లి గ్రామాల మధ్యలో ఉన్న ప్రధాన రహదారి వద్దనున్న చెరువు అలుగు పోయడంతో నీటి ప్రవాహానికి ట్రాక్టర్ అదుపుతప్పి పల్టీ కొట్టింది. దీంతో ట్రాక్టర్లో ఉన్న బియ్యం తడిసిపోయాయి. హమాలీలకు గాని ట్రాక్టర్ డ్రైవర్ గాని ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. గ్రామ ప్రజలు అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు చెప్పినా రెండు గ్రామాల మధ్యలో బ్రిడ్జి నిర్మించకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు.

## బీసీ విద్యార్థులంతా ఉద్యమానికి సిద్ధం కావాలి

### బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్



**మిర్యాలగూడ, అక్టోబర్ 15( జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై బీసీ విద్యార్థులంతా ఉద్యమానికి సిద్ధం కావాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. పట్టణంలోని డిగ్రీ కళాశాల విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అడుగడుగునా అణిచివేస్తూ ఉన్నాయి స్థానిక సంస్థల ఎన్నికలలో మరియు విద్యా, ఉద్యోగ రంగాలలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే వరకు విద్యార్థి లోకం ముందుండి ఉద్యమం చేయవలసిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం బీసీలను విద్యా ఉద్యోగ రాజకీయ రంగం లో పూర్తిగా అన్చివేస్తుందని ఆయన అన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ తరహాలోనే బీసీల ఉద్యమం ఉండబోతుందని ఆయన అన్నారు ఉద్యమానికి విద్యార్థి లోకం పెద్ద ఎత్తున కదలి రావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో.. జక్కా నాగేశ్వరరావు, ఎర్రబెల్లి గంగాధర్, పట్టేటి రమేష్, శంకర్, నవీన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బెదిరించడంతో మనస్థాపానికి గురై యువకుడు ఆత్మహత్య



**కోదాడ,( జనం సాక్షి):** బెదిరించడంతో మనస్థాపానికి గురై యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఖానాపురం గ్రామానికి చెందిన మృతుడు ఆటో డ్రైవర్ గా పనిచేసే బొడ్డు వెంకటేష్ అను అతను తను పనిచేసే యజమాను రాలితో సన్నిహితంగా ఉంటున్నాడనే అనుమానంతో, ఆమెతో గతంలో సన్నిహితంగా ఉండే గుడిబండ గ్రామానికి చెందిన కొండ గోపి అనే వ్యక్తి సోమవారం రాత్రి 8 గంటల సమయంలో కోదాడలోని కేఎస్ అపార్ట్మెంట్ వద్ద కు వచ్చి మృతునితో గొడవపడి కొట్టి చావు చావు అని పదేపదే తిట్టి, ఉదయం వరకు చావ నట్లయితే నా చేతిలో ఘోరమైన చావు చస్తావని బెదిరించి తన యొక్క మొబైల్ ఫోన్ లాగేసుకొని వెళ్లినట్లుగా తెలిపారు. మన స్థాపం చెంది మృతుడు ఖానాపురం గ్రామంలోని వారి యొక్క సొంత ఇంట్లో రేకుల కింద గల ఐరన్ రాడ్డుకు చీరతో ఉరి వేసు కుని చనిపోయినట్లుగా ఎస్ఐ తెలిపారూ . మృతుడు తండ్రి వీర య్య దరఖాస్తు మేరకు గోపి పైకేసు నమోదు చేసినట్లుగా తెలిపారు.

## సిపిఆర్ వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమము

### సిపిఆర్ వారోత్సవాలు అక్టోబర్ 13 నుండి అక్టోబర్ 17వరకు





**చింతపల్లి, అక్టోబర్ 15 (జనంసాక్షి)** ప్రతి ఒక్కరు సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ శ్రీదేవి అన్నారు...చింతపల్లి మండల కేంద్రంలోని సిపిఆర్ వారోత్సవాల్లో భాగంగా ఎంపీడివో మీటింగ్ కార్యాలయంలో , హైస్కూల్ లో, కేజీవిబి పాఠశాలలో సిపిఆర్ పై అవగాహనా కార్యక్రమమును నిర్వహించారు.. ఆమె మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మరణాలు గుండె జబ్బుల ద్వారానే అవుతున్నా యని, ప్రతి ఒక్కరూ సిపిఆర్ కార్డియో పల్మనరీ రిసాసిటే షాన్ పై అవగాహన పెంచుకొని అత్యవసర సమయంలో మన తోటి వారికి కార్డియా కరెస్టు నుండి సిపిఆర్ చేసి, అంబులెన్స్ ద్వారా దగ్గరలోని ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రాణాలు నిలబెట్టొచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు. కావున ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని పోషకాహారం తీసుకుంటూ ,ఉప్పును తగ్గించాలని, జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని, జీవనశైలి మార్పుల ద్వారానే జీవన శైలి వ్యాధులను అరికట్టవచ్చని తెలియజేశారు. మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత, ఎమ్మార్వో రమాకాంత్ శర్మ, వివిధ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దహన సంస్కారాలకు శాశ్వత స్థలం కేటాయించాలి



**చౌటుప్పల్ అక్టోబర్ 15 (జనం సాక్షి)** పట్టణ కేంద్రంలో దహన సంస్కారాలకు శాశ్వత స్థలం కేటాయించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. స్థానికంగా ఉర చెరువులో ఉన్న దహన సంస్కారాల స్థలాన్ని బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో లక్కారం చెరువు నిండి అలుగు ద్వారా నీరు ఊర చెరువులోకి వచ్చి నిండితే దహన సంస్కారాల స్థలం మునిగిపోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.దహన సంస్కారాలకు శాశ్వత స్థలం చూపించని పక్షంలో మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ముందు ప్రజలతో పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని సూచించారు. ఊర చెరువు నిండి అలుగు పోస్తే వలిగొండ రోడ్డులోని ప్రభుత్వ స్థలంలో ఉన్న అక్రమ కట్టడాలతో వాటర్ పెరిగి ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని పేర్కొన్నారు. అక్రమ కట్టడాలను వెంటనే నిలుపుదల చేసి, ప్రభుత్వ స్థలాన్ని రక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి పుర అధ్యక్షులు కడారి కల్పన యాదవ్, జిల్లా కమిటీ మాజీ ఉపాధ్య క్షులు రమణగోని శంకరయ్య, మున్సిపల్ సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి, మున్సిపల్ మాజీ ప్రధాన కార్యదర్శి కడారి ఐలయ్య యాదవ్, మారగోని గణేష్, బూత్ అధ్యక్షులు పాశం భరత్, ఎర్రగొని సత్యనారాయణ, గుండెపల్లి వెంకటరెడ్డి, పబ్బు నాగరాజు, బి. మనోజ్, సి.హెచ్. జగన్ పాల్గొన్నారు.

## 18న జరిగే రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతు



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** బీసీ రిజర్వేషన్ల సాధనకు వివిధ బీసీ సంఘాలతో ఏర్పడిన బీసీ జేఏసీ ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు తెలంగాణ జనసమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని తెలంగాణ జనసమితి సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ తెలిపారు.తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు గట్ల రమా శంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూదశాబ్దాలపాటు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కేవలం భౌతిక సరిహద్దుల కోసం మాత్రమే కాదన్నారు.సామాజిక, ఆర్థిక, రాజకీయ,సమానత్వ సాధన కొరకు సామాజిక, ప్రజాస్వామ్య తెలంగాణ నిర్మాణం కొరకు సంపద,విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు అందరికీ చేరుట కొరకు అని అన్నారు.గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలకులు ఆ వైపుగా అడుగులు వేయలేదని పేర్కొన్నారు.ప్రజా ఉద్యమ క్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల్లో మేనిఫెస్టోలో పెట్టిందని తెలిపారు.ఎట్టకేలకు అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఈ తీర్మానాన్ని ఆమోదించాయి కానీ ఈ బిల్లుకు న్యాయపరమైన రక్షణ జరగాలంటే షెడ్యూల్ తొమ్మిదిలో చేరుస్తూ పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం బిల్లును ప్రమోషన్ ప్రవేశపెట్టి చట్టం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బిల్లును ప్రవేశ పెట్టడం లేదని తెలిపారు.స్థానికంగా ఉన్న బిజెపి నాయకులు మాత్రం తాము బిల్లును సమర్థిస్తున్నామని చెబుతున్నారని అన్నారు.పార్లమెంట్ లో తక్షణమే బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నారబోయిన కిరణ్ కుమార్,పార్టీ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ గౌడ్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని వినయ్ గౌడ్, జిల్లా నాయకులు జాటోత్ శ్రీను నాయక్, సుమన్ నాయక్ బీసీ సెల్ జిల్లా నాయకులు పిట్టల మురళి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న బీసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన తెలంగాణ బందుకు పూర్తి మద్దతుగా ఈనెల 16న సాయంత్రం జిల్లా కేంద్రంలోని మహావీర్ ఫుడ్ కోర్ట్ కాన్ఫరెన్స్ హాల్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్ తెలిపారు.

### ట్రస్మా ఆధ్వర్యంలో నూతన ఎంవిఐ చంద్రశేఖర్ గౌడ్ కి ఘన సన్మానం..!



**మిర్యాలగూడ, అక్టోబర్ 15, (జనం సాక్షి)** మిర్యాలగూడ నూతన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా చంద్రశేఖర్ గౌడ్ భాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన వీరస్వామి పదవి విరమణ పొందగా, ఆయన స్థానంలో చంద్రశేఖర్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. కాగా బుధవారం మిర్యాలగూడ ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) ఆధ్వర్యంలో ఆయన ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకుడు వంగాల నిరంజన్ రెడ్డి, జిల్లా నాయకులు కుందూరు శ్యాంసుందర్ రెడ్డి, అలుగుబెల్లి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి వరప్రసాద్, డివిజన్ అధ్యక్షుడు కందాల శ్రీనివాసచారి, సెక్రటరీ ఓరుగంటి శ్యాంసుందర్, నర్సిరెడ్డి, సురేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి

## రాష్ట్రపతి పదవికే వన్నె తెచ్చిన

# మహనీయుడు అబ్దుల్ కలాం

### ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం

**దేశానికి తొలి మిస్సైల్ ను అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఎక్కడో పేద కుటుంబంలో జన్మించి ప్రపంచవ్యాప్తంగా అభిమానులును సంపాదించుకున్నారని అన్నారు. రాష్ట్రపతిగా ఎదిగిన గొప్ప శాస్త్రవేత్త భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప శాస్త్రజ్ఞుడు అని రాష్ట్రపతిగా అన్ని వర్గాల ప్రజల మన్ననలను అందుకుని ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న గొప్ప వ్యక్తి డాక్టర్ అబ్దుల్ కలామ్..**



**బోనకల్ ,అక్టోబర్ 15 (జనంసాక్షి):**
స్థానిక బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో డాక్టర్ ఏ పీ జె అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఎన్ ఎస్ ఎస్ చైర్మన్ శ్రీమతి నిళిని శ్రీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముందుగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలతో సత్కరించడం జరిగింది. కలాం ని ఉద్దేశించి శ్రీమతి నళిని శ్రీ మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అక్టోబర్ 15 ,1931 వ తేదీన రామేశ్వరంలో జన్మించారు. ప్రముఖ భారతీయ అంతరిక్ష శాస్త్రవేత్త మరియు రాజనీతిజ్ఞుడు 2002 నుండి 2007 వరకు భారతదేశ 11వ రాష్ట్రపతిగా పనిచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మాట్లాడటం జరిగింది. ఎ. మోహన్, జి. జోనాతాన్ బాబు, ఎ. రాజేంద్ర కుమార్, పి.లక్ష్మీకాంతం, డి. పద్మావతి, రామకృష్ణ,యం. రమేష్, యస్. రాజేంద్ర, జి.




ప్రీయ కుమార్ రెడ్డి, ఏ యూఎం కృష్ణ, యు డి సీ మదర్, అరుణ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. భారత క్షిపణి పితామహుడు మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా గా పేరొందిన భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా కలాం పూలమాలవేసి నివాళులర్పించారు.



యువత భారత మాజీ రాష్ట్రపతి, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలని ట్రినిటీ పాఠశాల ప్రిన్సిపాల్, డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల అన్నారు.అబ్దుల్ కలాం జయంతి వేడుకలను మున్సిపాలిటీ పరిధిలోని ట్రినిటీ హైస్కూల్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. **చౌటుప్పల్ జనంసాక్షి**



### డాక్టర్ కలాం సేవలు చిరస్మరణీయం

**కోదాడ( జనం సాక్షి):**
భారత దేశ మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త డాక్టర్ ఏ పీ జే అబ్దుల్ కలాం జయంతినీ బుధవారం కోదాడ పట్టణంలోనీ ఎన్ ఆర్ ఎస్ జూనియర్ కాలేజీలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కలాం చిత్ర పటానికి కాలేజ్ ఛైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాలలో దేశాభివృద్ధి కోసం విశేష కృషి చేసిన మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయం అని అన్నారు. కలాం ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ కరస్పాండెంట్ వేణుగోపాల్ రావు, అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య, వైస్ ప్రిన్సిపాల్ పలువురు లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



మండలంలోని మునిపంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం భారత మాజీ రాష్ట్రపతి మిసైల్ మ్యాన్ భారతరత్న డా. ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.
**రామన్నపేట, జనంసాక్షి**



భారత దేశ శాస్త్ర సాంకేతిక రంగాలకు విశిష్ట సేవలు అందించి దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. బుధవారం కలాం జయంతి సందర్భంగా కోదాడ పట్టణం గాంధీ పార్క్ లో ఉన్న కలాం విగ్రహానికి స్వర్ణ భారతి, విజయీభవ ట్రస్టు, ఇరుకుళ్ల ఫౌండేషన్, కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో విశ్రాంత అధ్యాపకులు శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు, మంత్రి ప్రగడ భారతారావు,పోతుగంటి నాగేశ్వరరావులతో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
**కోదాడ,జనంసాక్షి**



## పోషకఆహారంతోనే ఆరోగ్య పరిపుష్టి

**పి.ఏ.పల్లి,అక్టోబర్ 15(జనంసాక్షి)**
పోషకమాసంలో భాగంగా బుధవారం గుడిపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థిలకు ఎస్.శివానికి ప్రథమ బహుమతి,యన్.హారికకు ద్వితీయ బహుమతి గుడిపల్లి సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ తారకమ్మ బహుమతులు ప్రదానం చేశారు.ఆమె మాట్లాడుతూ కిషోరబాలికలకు పోషకహారం,ఆరోగ్యం వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తూ, పోషకాహార లోపాన్ని,రక్తహీనత తగ్గించేందుకు ఆహారపదార్థాలు, చిరుదాన్యాలు, పప్పులు, ఆకుకూరలు, కూరగాయలు వినియోగం ప్రోత్సహించేందుకు కిషోరబాలికలకు అవగాహన కల్పించారు.విద్యార్థినులకు గుడిపల్లి ఆరోగ్య ప్రాథమిక కేంద్రం ద్వారా రక్తపరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గుడిపల్లి మండల విద్యాధికారి సముద్రాల శ్రీనివాస్, వైద్యాధికారి ప్రియాంక,ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు కిషోరబాలికలు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

### ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలు
### ఎంపీడీవో మునయ్య,ఎంఈఓ శ్రీనివాస్



**మర్రిగూడ, అక్టోబర్ 15( జనం సాక్షి)**
మర్రిగూడ మండల పరిధిలోని ప్రాథమిక, ఉన్నత, మోడల్ స్కూల్, కస్తూరిబా పాఠశాలలకు చెందిన 24 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అలాగే ఇటీవల జిల్లాస్థాయిలో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న ఏడుగురు ఉపాధ్యాయులకు, మండల వనరుల కేంద్రం సిబ్బందికి బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మర్రిగూడ ఎంపీడీవో మునయ్య, స్పెషల్ ఆఫీసర్ బి వేణుగోపాల్, ఎంపీవో రవికుమార్, మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్ వివిధ సంఘాల నాయకుల చేతుల మీదుగా 33 మంది ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మునయ్య, ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ... ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నారని అభినందించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాలతి, శ్రీమతి శారద, రూప్ సింగ్,రామ తులసి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వెంకటేశం, కేజీబీవీ ఎస్ఓ సంఘ నాయకులు ఉదావత్ లచ్చిరాం, పాల్వాయి వెంకటరెడ్డి, మాస బాలరాజు, నాగవరం శ్రీనివాస్, సభావాట్ వెంకట కుమార్, రమణ, విటల్, రమేష్ గ్యార వెంకటేష్, కృష్ణారెడ్డి, శ్రీశైలం, బాలాజీ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట, అక్టోబర్ 15 (జనంసాక్షి):** అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని పిఏసిఎస్ సెంటర్ లో తడిసిన ధాన్యాన్ని మండల నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి కారణంగానే రైతులు తీవ్రంగా నష్టపోయారు.జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నా రైతులకు కావాల్సిన కనీస సదుపాయాలు ఏర్పాటు చేయాలని స్థితిలో ఉన్నారు.ముఖ్యమంత్రికి రాజకీయాలు తప్ప రైతుల బాధలు పట్టించుకునే పరిస్థితిలో లేదని అన్నారు.కేసీఆర్ హయంలో సీజన్ మొదలయ్యేకంటే ముందే కావలసిన వనరులు సమకూర్చే వాళ్ళమని.. అధికారులు, మిల్లర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి కొనుగోలులో లోపాలు లేకుండా చూసేవాళ్ళం అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మద్దతు ధర ఇవ్వకుండా రైతులను నష్టపోయేలా చేస్తున్నారు.ప్రభుత్వం 2300 మద్దతు ధర ఇస్తే మిల్లర్లు మాత్రం రైతులకు 1500 ఇస్తున్నా మిల్లర్లను ఎందుకు ప్రభుత్వం హెచ్చరించడం లేదు...?రేవంత్ రెడ్డి హయాంలో వ్యవసాయం దండగ అనే పరిస్థితి రాష్ట్రంలో దాపురించిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం షరతులు లేకుండా రైతు పండించిన మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ ఎంపీపీ నీల దయాకర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు మాజీ ఎంపీటీసీలు సాల్వేరు అశోక్, వేమవరం సుధీర్ బాబు, గొరిగె నరసింహ జిల్లా నాయకులు బద్దుల రమేష్, ఎస్.కె చాంద్ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ నాయకులు మిరియాల మల్లేశం, బొడ్డు అల్లయ్య, లవణం రాము, దుండగుల సమ్మయ్య, ఎండి అజాజ్, ఆవుల శ్రీధర్, గర్దాస్ విక్రమ్, రాస వెంకటేశ్వర్లు, బుర్ర శ్రీశైలం, లవణము ఉపేందర్, ఎండి మోసబ్, నల్ల సైదులు, ఎండి అంజద్, వంగాల బాబు, గట్టు నరేష్, గణేష్, కలీం, యాదయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తమ లక్ష్య సాధనకు కృషి చేయాలి

## ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యా సంస్థల అధినేత డాక్టర్ కోడి శ్రీనివాసులు..

## మెడికల్ సీట్ సాధించిన గాంధీజీ పాఠశాల పూర్వ విద్యార్థి ఏనుగు యశ్వంత్ రెడ్డికి ఘన సన్మానం..




**చండూరు, అక్టోబర్ 15 ( జనంసాక్షి ) :** విద్యార్థులు తమ లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని, నిరంతర సాధనతోనే అది సాధ్యమని ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యా సంస్థల అధినేత డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు.చండూరు మున్సిపాలిటీ లక్కినేని గూడెంకి చెందిన ఏనుగు అమరేందర్ రెడ్డి, మాధవి దంపతుల కుమారుడు యశ్వంత్ రెడ్డి ఇటీవల ప్రకటించిన నీట్ ఫలితాలలో వనపర్తి మెడికల్ కాలేజీ నందు ఎంబీబీఎస్ సీటు సాధించాడు. మెడికల్ సీట్ సాధించిన యశ్వంత్ రెడ్డిని బుధవారం చండూరు మున్సిపల్ కేంద్రంలోని స్థానిక గాంధీజీ పాఠశాల లో ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ఏనుగు అమరేందర్ రెడ్డి గతంలో బైక్ మెకానిక్ గా పని చేసి, ప్రస్తుతం దంపతులిద్దరూ వ్యవసాయం చేస్తూ తనకున్న ఇద్దరు పిల్లలను కష్టపడి చదివించారని, నాలుగు సంవత్సరాల క్రితం తమ కూతురు ఏనుగు హారిక టిఆర్ఆర్ కాలేజీ పటాన్ చెరువులో ఎంబీబీఎస్ సీటు సాధించి, ప్రస్తుతం హౌస్ సర్జన్ చేస్తుందని, ఇప్పుడు కుమారుడు యశ్వంత్ రెడ్డి మెడికల్ సీటు సాధించడం గర్వకారణమన్నారు. ఇద్దరూ విద్యార్థులు పదవ తరగతి వరకు గాంధీజీ విద్యాసంస్థల్లో చదవడం తమ గాంధీజీ విద్యా సంస్థలకే గర్వకారణం అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని అందరు విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో వీరిద్దరూ మంచి డాక్టర్లు గా పేరు ప్రఖ్యాతులు సాధించి, ఈ ప్రాంతానికి, సమాజానికి సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న గౌడ్, ప్రిన్సిపల్స్ భార్గవ్, పులిపాటి రాధిక, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎర్రబోడులో కాంగ్రెస్ కార్యకర్త మృతి

**కారేపల్లి, అక్టోబర్15(జనంసాక్షి) :** కారేపల్లి మండలంలో ఎర్రబోడులో కాంగ్రెస్ కార్యకర్త భూక్యా లాలు(53) బుధవారం మృతి చెందాడు. కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ చికిత్స తీసుకుంటున్న లాలు పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతదేవాన్ని కాంగ్రెస్ నాయకులు దమ్మాలపాటి ప్రసాద్, మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణలు సందర్శించి కాంగ్రెస్ పతాకాన్ని ఉంచి నివాళ్ళు అర్పించారు. పార్టీ అధికారంలో లేని సమయంలో కూడా పార్టీని అంటి పెట్టకోని పని చేసిన నికార్సైన కార్యకర్త లాలు అని వారు కొనియాడారు.

## కారేపల్లి కళాశాలలో అబ్దుల్ కలాం జయంతి



**కారేపల్లి, అక్టోబర్15(జనంసాక్షి) :** కారేపల్లి ప్రభుత్వం జూనియర్ కళాశాలలో బుధవారం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని ఘనంగానిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సుధారాణి, శ్రీనివాసు, శేషు ప్రసాద్‌లు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగంలో సరికొత్త అవిష్కరణలకు మార్గం చూపారని కొనియాడారు. కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అంటూ అబ్దుల్ కలాం నేటి యువతలో స్ఫూర్తి నింపా రన్నారు. ఆయన స్ఫూర్తితో యువత దేశానికి సరి కొత్త అవిష్కరణ లకు పూనుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు దుర్గాప్రసాద్, యాకయ్య, వనిత, పాష తదితరులు పాల్గొన్నారు.

## ఓముల్లోనే మేనేజ్మెంట్ సొల్యూషన్స్ వారి ఆధ్వర్యంలో డ్రైవర్ సెలక్షన్

**భువనగిరి, అక్టోబర్ 15(జనం సాక్షి)** తెలంగాణ రోడ్డు ప్రమాణ సంస్థ ల్లో హైదరాబాద్ రీజినల్ పరిధిలో ఉన్న ( బర్కత్ పుర, , కాచిగూడ , మిధాని, ఫలక్ నూమ , ముషీరాబాద్ , దిల్ సుఖ్ నగర్ , రాజేంద్రనగర్ , మెహిదీపట్నం , మహేశ్వరం , బండ్లగూడ , ఇబ్రహీంపట్నం , హయత్ నగర్ )14 డిపోలలో డ్రైవర్లు నియామకం కోసం ఎముల్లోనే మేనేజ్మెంట్ సొల్యూషన్ ఆధ్వర్యంలో ఔట్సోర్సింగ్ విధానం ద్వారా ఉద్యోగాలను చేపడుతున్నామని జనరల్ మేనేజర్ (అడ్మినిస్ట్రేషన్) ఎల్ జగన్నాథం విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఇట్టి సదా అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. పూర్తి వివరాల కొరకు కార్యాలయం అడ్రస్.6-3-569/1/7/3 రాక్లల కాంపౌండ్ సోమాజిగూడ హైదరాబాద్ 500082 ని సంప్రదించగలరు. ఫోన్ నంబరు 040 23309944,23309955 .

# బిసి బంద్ జయప్రదం చేయండి

## బీసీ సంక్షేమ సంఘం నాయకులు, బీసీ కులాల నేతలు సమన్వయ కర్తలు మెరుగు మధు, మాటూరి అశోక్



**భువనగిరి, అక్టోబర్ 15(జనంసాక్షి)** బీసీ రిజర్వేషన్లు సాధన విషయంలో ప్రజలందరూ పాల్గొని ఈనెల 18న జరపతలపెట్టిన బీసీ బంద్ ని విజయవంతం చేయాలని బీసీ సంఘాల సమన్వయ సంఘం కోరింది. స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో వివిధ రాజకీయ పార్టీల బిసి నేతలు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు, బీసీ కులాల నేతలు సమన్వయ కర్తలు మెరుగు మధు, మాటూరి అశోక్ ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో 18 జరగనున్న తెలంగాణ బిసి బంద్ ను యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని వక్తలు ఏకగ్రీవ తీర్మానం చేశారు. జిల్లాలోని వ్యాపార సంఘాలు, విద్యాసంస్థల యాజమాన్యాలు బందుకు సహకరించాలని కోరారు..కార్యక్రమంలో తమ తమ పార్టీల నుండి పూర్తి సహకారం అందిస్తామని బందులో పాల్గొంటామని బిజెపి, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, బి ఆర్ ఎస్, టీపీఎస్ పార్టీల నాయకులు అన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శులు పెంట నరసింహ, అఖికం లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, బిజెపి జిల్లా నాయకులు సుర్వి శ్రీనివాస్ గౌడ్, దేవరకొండ నరసింహాచారి, పిట్టల బాలరాజు, టిఆర్ఎస్ నాయకులు బీరు మల్లయ్య, ఏనబోయిన ఆంజనేయులు, సిపిఐ నాయకులు ఏశాల అశోక్, సిపిఎం మాయ కృష్ణ,ప్రైవేట్ డిగ్రీ కళాశాల నాయకులు చిక్కా ప్రభాకర్, దరిపల్లి ప్రవీణ్,పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్క వెంకటేశ్వర్లు, మేర సంఘం కీర్తి సత్యనారాయణ, పట్టు సంఘం కుమార్ విక్రమ్, కుమ్మర సంఘం గోపాల్, ముదిరాజ్ సంఘం సాధు విజయకుమార్, వంజరి సంగం కలియా నాగరాజు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి, బీసీ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బాబురావు గొట్టిపాముల, యాదవ సంఘం కనక బాలకృష్ణ, రజక సంఘం సిరికొండ శివ, ఎంబీసీ జిల్లా అధ్యక్షులు కొత్త బాలరాజు, బీసీ సంఘం నాయకులు సాయిని యాదగిరి, పేరపు రాములు, ఎరుకల వెంకటేష్ గౌడ్, అశోకా చారి, అమృతం సత్యనారాయణ, మాటూరు బాల్వేశ్వర్, రామ్మూర్తి, రేఖల ఆనందం, మాటూరు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.